జ) క్రింద తెలిపిన విజయవాడ, కడప, తిరుపతి బహిరంగ విచారణ సమయములలో పాల్గొని తమ సూచనలను / అభ్యంతరములను తెలియజేయవచ్చును.

స్థలము/తేది	బహిరంగవిచారణ జరుగు ప్రదేశము	సమయము
విజయవాడ (09-01-2020) గురువారము	సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయం / ఆపరేషన్ ఆఫీసు, విజయవాడ, ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్, పి.డబ్ల్యూ.డి గ్రౌండ్ ఎదురుగా, విజయవాడ	ఉ॥ 10-00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు మరియు మ॥ 2.00 గం॥ నుండి సా॥ 4.30గం॥ల వరకు.
కడప (10-01-2020) శుక్రవారము	జెడ్.పి. మీటింగ్ హాల్, కడప	ఉ॥ 10-00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు మరియు మ॥ 2.00 గం॥ నుండి సా॥ 4.30గం॥ల వరకు.
తిరుపతి (11-01-2020) శనివారము	కాన్ఫెరెన్స్‌హాలు, కార్పొరేట్ ఆఫీసు (విద్యుత్‌నిలయం), / ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్, ఇ.నెం. 19-13-65/ఎ, శ్రీనివాస కళ్యాణమండపము వెనుక వైపు, తిరుచానూరు రోడ్డు, తిరుపతి-517 503	ఉ॥ 10-00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు మరియు మ॥ 2.00 గం॥ నుండి సా॥ 4.30గం॥ల వరకు.

01/01/2020

DESPATCHED
DATE 2/1/20

చీఫ్ జనరల్ మెనేజర్ / ఆర్.ఎ.సి.,

దీని నకలు క్రిందివారికి పంపడమైనది :

1. **ది సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి** (APERC), **11-4-660, 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు**

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

తిరుపతి

నుండి,
చీఫ్ జనరల్ మెనేజర్ / ఆర్.ఎ.సి.,
ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్,
ప్రధాన కార్యాలయము,
ఇంటి నెం. 19-13-65/A,
శ్రీనివాసపురం, తిరుపతి.

కు,
శ్రీ పాలకూరు సుబ్రమణ్యం
S/o పి. చంగయ్య
సూరినేనివారి పల్లె, పాకాల సబ్‌డివిజన్
పాకాల మండలం, చిత్తూరు జిల్లా

లేఖ.నెం.సిజియం/ ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ /జియం/ ఆర్.ఎ.సి. / పి.నెం.9/ డి.నెం. 07 /20, తేది. 01 -01-2020

ఆర్య్యా,

విషయము : 2020-2021 సంవత్సరమునకు ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ యొక్క ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలు - శ్రీ పాలకూరు సుబ్రమణ్యం, తండ్రి పి. చంగయ్య, సూరినేనివారి పల్లె, పాకాల సబ్‌డివిజన్, పాకాల-517112, పాకాల మండలం, చిత్తూరు జిల్లా వారి సూచనలు మరియు అభ్యంతరముల గురించి.

సూచిక : శ్రీ పాలకూరు సుబ్రమణ్యం, తండ్రి పి. చంగయ్య, సూరినేనివారి పల్లె,పాకాల సబ్‌డివిజన్, పాకాల-517112, పాకాల మండలం, చిత్తూరు జిల్లా వారి లేఖ తేది. 18-12-2019

*****

పై సూచికలో, సెక్రటరి ఎ.పి.ఇ.ఆర్.సి వారి ఆదేశాలననుసరించి 2020-2021 సం॥ నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి వద్ద ప్రతిపాదించిన ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలకు శ్రీ పాలకూరు సుబ్రమణ్యం, తండ్రి పి. చంగయ్య, సూరినేనివారి పల్లె, పాకాల సబ్‌డివిజన్, పాకాల-517112, పాకాల మండలం, చిత్తూరు జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి పంపిన సూచనలు మరియు అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచడమైనది.

1) గృహ విద్యుత్ వినియోగములో ప్రస్తుతము వున్న స్లాబు 0-50 నుండి 0-100 యూనిట్ల వరకు పెంచాలి.

జ) పేద (బి.పి.ఎల్.) వర్గముల వారి ఆర్థిక పరిస్థితులను పరిగణించి 50 యూ॥ వరకు యూనిట్ చార్జీ రూ॥ 1.45గా ప్రతిపాదించడమైనది. ఈ స్లాబును 100 యూ॥ వరకు పెంచడం సమంజసం కాదు.

2) గ్రామీణ ప్రాంతములో వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్‌లకు ఆన్ / ఆఫ్ స్విచ్‌లను ఏర్పాటు చేయాలి. పాతవాటిని మరమ్మత్తు చేసి అందుబాటులోకి తేవాలి.

జ) ఆన్ / ఆఫ్ ఎబి స్విచ్‌లను తీసివేయబడిన మదర్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ల స్థానములో ఏర్పాటు చేయబడడం జరుగుచున్నది. ఈ ఎబి స్విచ్‌లు 6 నుండి 8 క్రొత్తగా ఏర్పాటు చేసిన (25 / 16 కెవిఎ) డిటిఆర్‌లను నియంత్రించుచున్నవి.

3) విద్యుత్ వాడకం ఇంటి మీటర్లు కాలిపోయిన వినియోగదారుని తప్పిదము లేకున్నా దాని రుసుము రూ॥ 1050 మాదగ్గర మీసేవా ద్వారా కట్టిస్తున్నారు. ఇంది ఎంతవరకు న్యాయమని తెలపాలి.

జ) మీటరు వినియోగదారుని వలన కాలినచో మీటరు మార్చుటకయ్యే ఖర్చును గౌరవ కమీషన్ జారీచేసిన సాధారణ నియమ నిబంధనలు 2006 (సెక్షన్ 7.5.2) ప్రకారము వసూలు చేయబడినది.

4) పాకాల సబ్‌డివిజన్ పరిధి ఎస్.గొల్లపల్లె డిస్ట్రిబ్యూషన్ పరిధిలో సర్వీసు కొరకు అర్జిపెట్టి సదరు సర్వీసుకు సంబంధించిన 3హెచ్.పి. 3,200 రూ॥లు చెల్లించినాను. నాకు సర్వీసు ఇవ్వలేదు. దీనికి సంబంధించిన మీ సేవలో జమచేసిన రశీదు నకలను జతపరుచుచున్నాను. నాకు వెంటనే సర్వీసు ఇప్పించాలి.

జ) ప్రభుత్వము నిర్ణయించిన కోటా మరియు ప్రయారిటీ ప్రకారము వ్యవసాయ సర్వీసులు జారీ చేయటం జరుగుతుంది.

5) నాకు వ్యక్తిగతముగా విన్నవించుట కొరకు తిరుపతి బహిరంగ విచారణ సమయములో 20 నిమిషములు కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

జ) క్రింద తెలిపిన విజయవాడ, కడప, తిరుపతి బహిరంగ విచారణ సమయములలో పాల్గొని తమ సూచనలను / అభ్యంతరములను తెలియజేయవచ్చును.

స్థలము/తేది	బహిరంగవిచారణ జరుగు ప్రదేశము	సమయము
విజయవాడ (09-01-2020) గురువారము	సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయం / ఆపరేషన్ అఫీసు, విజయవాడ, ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్, పి.డబ్ల్యూ.డి గ్రౌండ్ ఎదురుగా, విజయవాడ	ఉ॥ 10-00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు మరియు మ॥ 2.00 గం॥ నుండి సా॥ 4.30గం॥ల వరకు.
కడప (10-01-2020) శుక్రవారము	జెడ్.పి. మీటింగ్ హాల్, కడప	ఉ॥ 10-00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు మరియు మ॥ 2.00 గం॥ నుండి సా॥ 4.30గం॥ల వరకు.
తిరుపతి (11-01-2020) శనివారము	కాన్ఫెరెన్స్‌హాలు, కార్పొరేట్ ఆఫీసు (విద్యుత్‌నిలయం), / ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్, ఇ.నెం. 19-13-65/ఎ, శ్రీనివాస కళ్యాణమండపము వెనుక వైపు, తిరుచానూరు రోడ్డు, తిరుపతి-517 503	ఉ॥ 10-00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు మరియు మ॥ 2.00 గం॥ నుండి సా॥ 4.30గం॥ల వరకు.

01/01/2020

DESPATCHED
DATE 2/1/20

చీఫ్ జనరల్ మెనేజర్ / ఆర్.ఎ.సి.,

దీని నకలు క్రిందివారికి పంపడమైనది :

1. ది సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC), 11-4-660, 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

తిరుపతి

నుండి,
చీఫ్ జనరల్ మెనేజర్ / ఆర్.ఎ.సి.,
ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్,
ప్రధాన కార్యాలయము,
ఇంటి నెం. 19-13-65/A,
శ్రీనివాసపురం, తిరుపతి.

కు,
శ్రీ కాకర్ల గురుస్వామి నాయుడు,
S/o కె. రామానాయుడు,
ఇంటి నెం.2-33/1, సూరినేనివారిపల్లె
పాకాల సబ్‌డివిజన్, పాకాల మండలం - 517112
చిత్తూరుజిల్లా.

లేఖ.నెం. సిజియం/ ఆర్.ఎ.సి. /ఎ.పి.ఎస్.పి.డి.ఎల్./ పి.నెం.10/ డి.నెం. 21 /20, తేది. 02-01-2020

ఆర్యా,

విషయము : 2020-2021 సంవత్సరమునకు ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ యొక్క ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలు - శ్రీ కాకర్ల గురుస్వామినాయుడు, తండ్రి కె. రామయ్యనాయుడు, 2-33/1 సూరినేనివారిపల్లె, పాకాల సబ్‌డివిజన్, పాకాల మండలం-517112, చిత్తూరు జిల్లా వారి సూచనలు మరియు అభ్యంతరముల గురించి.

సూచిక : శ్రీ కాకర్ల గురుస్వామినాయుడు, తండ్రి కె. రామయ్యనాయుడు, 2-33/1, సూరినేనివారిపల్లె, పాకాల సబ్‌డివిజన్, పాకాల మండలం-517112, చిత్తూరు జిల్లా వారి లేఖ తేది. 18-12-2019 చేరిన తేదీ 19-12- 2019

*****

పై సూచికలో, సెక్రటరి ఎ.పి.ఇ.ఆర్.సి వారి ఆదేశాలననుసరించి 2020-2021 సం॥ నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి వద్ద ప్రతిపాదించిన ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలకు శ్రీ కాకర్ల గురుస్వామినాయుడు, తండ్రి కె. రామయ్యనాయుడు, 2-33/1, సూరినేనివారిపల్లె, పాకాల సబ్‌డివిజన్, పాకాల మండలం-517112, చిత్తూరు జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి పంపిన సూచనలు మరియు అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచడమైనది.

1) గృహ విద్యుత్ చార్జీలు 0-50గా ఉన్న స్లాబును 0-100 వరకు పెంచాలి. 50 యునిట్లు నుండి 75 యూనిట్లవరకు ఉన్న స్లాబును తొలగించాలి. అధిక విద్యుత్ వినియోగదారులు ఈపరిధిలో విద్యుత్ వాడుచున్నారు. కనీసము దారిద్రరేఖకు దిగువున వున్న వినియోగదారులయిన (బి.పి.ఎల్) వారికి అయిన ఈ స్లాబును అమలుచేసేటట్లు గౌరవ కమీషన్ వారు సడలించాలి అని కోరుచున్నాను.

జ) పేద (బిపిఎల్) వారి ఆర్థిక పరిస్థితులను పరిగణంచి 50 యూ॥ వరకు యూనిట్ చార్జీ రూ॥ 1.45 గా ప్రతిపాదించడమైనది. ఈ స్లాబును 100 యూ॥ వరకు పెంచడం సమంజసం కాదు.

2) విద్యుత్ వినియోగపు బిల్లు / నోటీసు నందు ముద్రించబడిన వివరములకు మీటర్ రీడింగ్ చార్జీలు నమోదు చేయు వివరములకు ఒకదానికి ఒకటి ఎంత మాత్రము పొందన లేకుండా నమోదు చేయుచున్నారు దీనివల వినియోగదారులకు అగమ్యగోచరంగా వున్నది. దీనిని మరింత మెరుగుపరిచి ఆధునీకరించి వినియోగదారునికి అర్థమయ్యే విధముగా సదరు బిల్లు నందు నమోది పరచి వినియోగదారునికి అందించాలి. సదరు విషయమును గత సం॥ బహిరంగ విచారణలో కూడా విన్నవించియున్నాను. కాని ఇంతవరు ఎటువంటి మార్పు లేదు. కావున గౌరవ కమీషన్ వారు తగువైన ఆదేశాలను సంబంధిత వారికి ఇవ్వవలయునని కోరుచున్నాను.

జ) బిల్లు యొక్క పరిమాణం మార్చుటకు మరియు విద్యుత్ బిల్లులోని వివిధ భాగాలకు సబంధించిన వివరములు సరియైన క్రమములోనే ముద్రించుటకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

3) గృహావసరాల విద్యుత్ వినియోగపు మీటరు కాలిపోయిన కారణముతో నిమిత్తం లేకుండా వినియోగదారుని వద్ద నుండి రూ॥ 1050లను మీసేవా ద్వారా జమచేసితే గాని కొత్తమీటరు అమర్చుతున్నారు. కాని సదరు మీటరు కేవలము వినియోగదారుని వలన కాలినది లేక డిపార్టుమెంటు వలన కాలినది తేల్చకుండా నీ వినియోగదారుని వద్ద వసూలు చేయుచున్నారు. ఇది ఎంతవరకు సమంజసమో తెలియాలి.
సదరు మీటరు డిపార్టుమెంటు వారు అమరుస్తారు. దాని యొక్క పనితనము, సామర్థ్యము, అది పని చేయు కాలము, మీటరు తయారుచేయు కంపెని. దానికి భీమా మొదలగునవి అన్నియు డిపార్టుమెంటు వారి పరిధిలో వున్నప్పుడు. కేవలము వినియోగదారుడు ఏవిధంగా భాద్యుతో తెలియాలి. సదరు మీటర్ తయారి లోపము వల్ల కుడా కాలిపోయే ప్రమాదము వుంది కదా, కావున గౌరవ కమీషనరు వారు పైవిషయమును పరిశీలించి సదరు మీటరు కాలినప్పుడు వినియోగదారునిపై భారము మోపకుండా తగువైన ఆదేశాలు ఇవ్వాలి.

జ) డిపార్ట్‌మెంట్ వారు మీటర్ కాలిపోయిన తరువాత ఆప్రదేశానకి వెళ్ళి అక్కడి మీటర్ కాలిపోయిన వాస్తవాన్ని పరిశీలించి, మీటరు డిపార్టుమెంట్ తప్పు వలన కాలిపోతే దానిని ఉచితంగా మార్చబడుతుంది.

డిపార్ట్‌మెంట్ వారు ఐ.ఎస్. స్టాండర్డ్స్‌లను అనుసరించి పరీక్షించిన తరువాతనే మీటర్లను కొనడం జరుగుతున్నది.

4) గ్రామీణ ప్రాంతములలో ముఖ్యముగా వ్యవసాయ ఫీడర్లు అస్తవ్యస్తముగా క్రిందికి వేలాడుతు ప్రమాదపు అంచున ఊగిసలాడుతు సరియైన కాలపరిమితో కూడిన పర్యవేక్షణ లేకుండా ప్రమాదములకు ఆస్కారము కలిగించుచున్నది.వీటిని వెంటనే సరిచేసి వ్యవసాయము చేయు రైతుల ప్రాణాలను కాపాడవలెయును మరియు పురాతనమైన ఇనుప స్తంభాలను మార్చి విద్యుత్ ప్రమాదాలను నివారించాలి.

జ) ఎప్పటికప్పుడు డిపార్ట్‌మెంట్ వారు వదులుగా ఉన్న వైర్లను, వంగిన మరియు విరిగిపోయిన పోల్‌లను మార్చుట జరుగుతున్నది. నిర్దిష్ట సమస్యలను సంబంధిత క్షేత్రస్థాయి అధికారుల దృష్టికి తెచ్చి తగు పరిష్కారము పొందగలరని కోరుచున్నాము.

5) గ్రామీణ ప్రాంతాలలో ఇదివరకు అమర్చిన హెచ్.వి.డి.ఎస్ పథకము ద్వారా వ్యవసాయ సరఫరా నిమిత్తము డిటిఆర్‌లకు ఆన్ / ఆఫ్ ఎబి స్విచ్‌లను తక్షణము యుద్ధప్రాతిపదికముగా అమర్చవలెను. మరియు మరమత్తుకు

గురియైన ఎబి స్విచ్‌లను వాటి ఉపకరములను తక్షిణము అందుబాటులో వుంచి రిపేరు చేయించి విద్యుత్ ప్రమాదాల బారి నుండి రైతులను కాపాడాలి.

జ) ఆన్ / ఆఫ్ ఎబి స్విచ్‌లు తీసివేయబడిన మథర్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ల స్థానములో ఏర్పాటు చేయబడుచున్నది. ఈ ఎబి స్విచ్‌లు 6 నుండి 8 క్రొత్తగా ఏర్పాటు చేసిన (25 / 16 కెవిఎ) డిటిఆర్‌లను నియంత్రించుచున్నవి.

6) గ్రామీణ ప్రాంతములలో వ్యవసాయ సరఫరాకు అమర్చిన డిటిఆర్‌లు కాలిపోయిన మరియు దొంగలించబడిన వాటి స్థానములో సకాలములో అమర్చక పంటలు ఎండిపోవు చున్నవి. వివిధ సాంకరేతిక కారణలతో సరిపడు రోలింగ్ స్టాకు లేకుండా మరియు ఎఫ్ఐఆర్ కాపీలు లేవని నెలలకొద్ది రైతులు నిరీక్షించుచున్నారు. కేవలము పేపరుకు పరిమితమైన విధంగా 24 గం॥లు 48 గం॥లు 72గం॥లు వున్నవి. కాని క్షేత్రస్థాయిలో ఆచరణ సాధ్యంకాలేదు మరియు సదరు డిటిఆర్‌లను మార్చుటకు ఉపయోగించే ఉపకరములు చైన్‌బ్లాక్‌లు కూడాలేకుండా రైతులు ఇబ్బంది పడుతున్నారు. సదరు చైను బ్లాకులను రైతులు బయట ప్రాంతములలో అధిక మొత్తములో వాటికి అద్దెలను చెల్లించి సమకూర్చుతున్నారు మరియు సదరు డిటిఆర్‌లను అమర్చుటకు క్రొత్తగా కూలీల బెడద కూడా చేరువయినది. డిటిఆర్‌ను అమర్చాలన్న పాడైన దానిని దింపాలన్న 4 కూలీలు కావలసియున్నది. ఇది రైతులకు శాపముగా మారినది. వీరి యొక్క కూలీలను కూడా రైతులు భరించుచున్నారు. పైవాటిని అధికమించడానికి సబ్‌డివిజన్ పరిధిలో వున్న డిటిఆర్‌ల రవాణా చేయు వాహనములకు చైన్ బ్లాకులను అమర్చి తగువైన రవాణా మరియు డిటిఆర్‌లను అమర్చు మినిక్రేన్ లాంటి వాహనములను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి. గౌరవ కమీషనరు వారు పొందుపరచిన టారిఫ్ ఆర్డరు ప్రకారము క్షేత్రస్థాయిలో అమలు జరగడము లేదు వెంటనే వీటిని పరిశీలించి రైతుల మీద ఆర్థికభారము పడకుండా గౌరవ కమీషనరు వారు పొందుపరచిన టారిఫ్ ఆర్డరు ప్రకారము క్షేత్ర స్థాయిలో అమలు జరగడము లేదు వెంటనే వీటిని పరిశీలించి రైతుల మీద ఆర్థిక భారము పడకుండా గౌరవ కమీషనరు వారు తగువైన ఆదేశాలు ఇవ్వవలయునని కోరుచున్నాను. పై విషయములను గత సం॥ బహిరంగ విచారణలో కూడా మీ దృష్టికి తెలియపరినాను.

జ) డిపార్ట్‌మెంట్ వారు నిర్ణీత సమయంలో సెక్షను / సబ్‌డివిజన్ వద్ద నున్న సంబంధిత సిబ్బంది, సామగ్రిని మరియు వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్‌ను ఉపయోగించి కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను మార్చటం జరుగుతున్నది.

7) గ్రామీణ ప్రాంతములలో విద్యుత్ సరఫరా చేయు 11కెవి పింగాణి డిస్క్‌లు, పిన్స్ ఇన్సులేటర్లు కాలిన పాడైన మరమత్తులకు గురిఅయిన విద్యుత్ సరఫరా ఆటంకము ఏర్పడుచున్నది. వీటిని సకాలములో గుర్తించుటకు క్షేత్రస్థాయిలో కాలయాపన జరుగుచున్నది. దీనికి సబందించిన ఆధునిక సాంకేతికతను కనుగొనే విధముగా మేధావులు మరియు శాస్త్రవేత్తల సహాయ సహకారములు ISRO ద్వారా వినియోగదారునికి విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలి.

జ) ఇన్సులెటర్‌లు, డిస్క్‌లు కాలిపోయిన వెంటనే ఎప్పటకప్పుడు మార్చడం జరుగుతున్నది. కొత్త సబ్‌స్టేషన్‌ల నిర్మాణం ద్వారా ఓల్టేజ్ మెరుగుదల మరియు 11కె.వి. ఫీడర్ యొక్క దూరాన్ని తగ్గించడం జరుగుచున్నది.

8) గృహ వినియోగదారుల విద్యుత్ వాడకము మీటర్లు పాడైన చెడిపోయిన, కాలిపోయిన మీటర్లు ప్రతి సబ్ డివిజన్ పరిధిలో కుప్పలు కుప్పలుగా పేర్చుతున్నారు. అవి ఎందుకు ఆవిధంగా జరుగుచున్నవి. వాటిని స్క్రాప్ కింత వేస్తారా వాటిపై సంవత్సర ఆడిటింగ్ ఉందా. ఉంటే స్క్రాప్ కింద వేసిన వచ్చిన పైకము ఏపద్దలో జమచేయుచున్నారు. అవివరములను ఏఆర్ఆర్ టారిఫ్‌లో పొందుపరిచి వినియోగదారులకు తెలియపరచండి.

జ) మార్చిన మీటర్లను ఎప్పటికప్పుడు వేలం ద్వారా విక్రయించడం జరుగుతున్నది. స్క్రాప్ అమ్మకపు విలువను బహుళవార్షిక ఆదాయ ప్రతిపాదనలలో కనబరచడం జరుగుతుంది.

9) విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ ప్రమాదములో మరణించిన లేదా అంగవైకల్యము చెందిన వారికి ఎక్స్‌గ్రేషియా ద్వారా అందరికి ఒకే విధంగా అందించ కుండా నష్ట పరిహారము ద్వారా అంటే దీనిని వేరుగా చూపి పరిహారము చెల్లించవలయును.

జ) ఎక్స్‌గ్రేషియాను మరణించిన మరియు గాయపడిన మనుషులకు లేదా జంతువులకు గౌరవ ఎపిఇఆర్‌సి విద్యుత్ ప్రమాదాల భాదితులకు నష్టపరిహారము నిబంధన, 2017 (2వ నిబంధన) ప్రకారం ఇవ్వడం జరుగుతుంది.

10) వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు ప్రస్తుతము సౌర పంపు సెట్లను మార్చు నిమిత్తము 5 హెచ్.పి అశ్వసామర్థ్యము వున్న వాటికి మాత్రమే మార్చుటకు వీలువున్నది. కాని భూగర్భ జల లభ్యత దృష్ట్యా సదరు అశ్వసామర్థ్యము 5 హెచ్.పి నుండి 10 హెచ్.పి. వరకు సోలార్ విద్యుత్ పంపుసెట్లను మార్చుకొనుటకు వీలు కల్పించాలి అని కోరుచున్నాను.

జ) ఎపిఎస్‌పిడిసిఎల్ పరిధిలో ఇంతవరకు 113 నెంబర్లు 3 హెచ్.పి. పంపుసెట్లు మరియు 20023 నెంబర్ల 5 హెచ్.పి. ఆఫ్ గ్రిడ్ సౌర పంపు సెట్లను ఏర్పాటు చేయడం జరిగినది. నీటి స్థాయి 10 మీటర్ల లోపు వున్న చోట ఉపరితల పంపుసెట్లతో మరియు 10 నుండి 15 మీటర్ల స్థాయిలో వున్న వాటికి నీటిలో మునిగిన పంపు సెట్లను ఏర్పాటు చేయడం జరిగినది.

ప్రస్తుతము ఎం.ఎన్.ఆర్.ఇ. వారు సౌర పి.వి. పంపుసెట్ల సామార్థ్యాన్ని 5 హెచ్.పి నుండి 7.5 హెచ్.పి.కి పెంచడం జరిగినది తదనుగుణముగా రాష్ట్రప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసిన తరువాత ఏర్పాటు చేయడం జరుగుతుంది.

11) ఎస్‌పిడిసియల్ పరిధిలోని జిల్లాల గ్రామాల పరిధిని భూగర్భ జల నీటిమట్టము దృష్ట్యా చాలా రెవిన్యూ గ్రామాలు నిషేధిత జాబితాలో వుంచారు. ప్రస్తుతము వర్షములు సంవృద్ధిగా వర్షించిననూ తద్వారా భూగర్భజాల నీటి మట్టము సంవృద్ధిగా ఉన్న రెవిన్యూ గ్రామాలను సదరు నిషేధిత జాబితా నుంచి తొలగించి రైతులకు వ్యవసాయ సర్వీసులను మంజూరు చేయాలి.

జ) రెవెన్యూ గ్రామలను నిషేదిత జాబితా నుంచి తొలగించుట డిస్కం పరిధిలో లేదు.

12) ఏదేని విద్యుత్ ప్రమాదాలు సంభవించినపుడు ప్రకృతి విపత్తు సంభవించినపుడు తక్షణము విద్యుత్తు పునరుద్ధరణ నిమిత్తము సబ్ డివిజన్ పరిధిలో కావలసిన అన్ని ఉపకరణాలతో పాటు తగువైన సిబ్బందితో కూడిన వాహనమును సమకూర్చి వినియోగదారులకు సత్వరము సేవలను అందించాలి.

జ) ప్రకృతి విపత్తుల సమయంలో మనుష్యులు, సామాగ్రి మరియు వాహనములను యుద్ద ప్రాతిపదికన సిద్దం చేయుచూ దెబ్బతిన్న లైన్లు పరికరములను పునరుద్ధరించి యధాతధ స్థితికి తెచ్చు విధంగా చర్యలు గైకొనబడుచున్నది.

13) ఆంధ్రప్రదేశ్ ఎస్పిడిసిఎల్‌కు విద్యుత్ రెగ్యూలేటరి కమీషన్ సామర్థ్యపు ప్రామాణికాలను నిర్దేశించిన పౌరసేవా పట్టికనందు వరస సంఖ్య 4 పంపిణి ట్రాన్స్‌ఫార్మర్లు మరమత్తులు చేయుట నగరములు, పట్టణములు 24 గం॥లోపు గ్రామీణ ప్రాంతాలు 48 గం॥లోపు ప్రతి తప్పిదమునకు రూ॥ 200 గావున్నది. దీనిని రూ॥ 500కూ పెంచాలి మరియు ప్రతి వినియోగదారునికి రూ॥ 100గా వున్న దానిని 1 రోజుకు రూ॥ 300గా ఆలస్యమునకు పరిహారముగా చెల్లించాలి. దీని వలన జవాబుదారి తనము పెరిగి వినియోగదారులకు త్వరితగతిన సేవలు అందగలవు.

జ) ప్రస్తుతము వున్న సిబ్బంది మరియు సర్వీసుల సంఖ్య దృష్ట్యా నష్ట పరిహారం మొత్తమును పెంచుట సమంజసం కాదు.

14) వినియోగదారులకు సంభందించిన గృహ నివాస మీటరు రీడింగ్ ప్రతి నెల కాల పరిమితిని పాటించక ఒప్పంద కార్మికుల ద్వారా మీటరు రీడింగ్ నమోదు చేయుచున్నారు. దీనివలన వినియోగదారుని స్లాబు రేటు మారిపోయి అధిక చార్జీలు చెల్లించవలసి వస్తున్నది. కాల పరిమితిని సక్రమంగా అమలు చేసి మీటరు రీడింగ్ బిల్లునందు నమోదు చేసి సకాలములో సదరు సర్వీసు వినియోగదారునికి బిల్లును అందజేయవలసినదిగా ఆదేశాలు ఇవ్వవలయునని కోరుచున్నాను.

జ) మీటర్ రీడింగు తీయుటకు షెడ్యుల్ ఇవ్వడం జరిగినది. ఆ షెడ్యుల్ ప్రకారమే రీడింగులు తీయడం జరుగుచున్నది. ఇంకను ఖచ్చితముగా షెడ్యులు అనుసరించుటకై తగు చర్యలు గైకొనబడుతాయి.

15) విద్యుత్ వినియోగపు చార్జీలు తగ్గాలంటే గత ఉమ్మడి రాష్ట్రము నందు జరిగిన పిపిఏలపై పునఃసమీక్ష జరిపి అధిక ధరల కొనుగోలును వెంటనే సవరించాలి.

జ) ఎపి డిస్కంలు వాయు విద్యుత్ ప్రాజెక్టుల ధరలను ఆ॥ సం॥ 2015-16 నుండి ఆ॥ సం॥ 2019-20 వరకు సవరించుటకై గౌ॥ కమీషన్ ఎదుట ఓ.పి. సంఖ్య. 17/ 2019 దాఖలు చేసినవి. ఆ అభ్యర్థన విచారణలో వున్నది.

16) సాంప్రదాయేతర ఇంధనము అనగా సౌరశక్తి, పవన విద్యుత్ వల్ల అందే విద్యుత్ ప్రాజెక్టులను విరివిగా అభివృద్దిపరచి, ప్రోత్సహించి వినియోగదారులను అందుబాటులోనికి తేవాలి.

జ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సౌర, పవన మరియు సౌర - పవన హైబ్రిడ్ విద్యుత్‌లకు సంబంధిచిన విధానాలను 2018వ సంత్సరానికి జి.ఓ. నెం. 1,2 & 3, తేది. 03.01.19 నాడు ఇవ్వడం జరిగింది మరియు సాంప్రదాయేతర విద్యుత్‌ను ప్రోత్సహించుటకు జి.ఓ. నెం. 35 తేది. 18.11.19 ఇవ్వడం జరిగింది. పైన పేర్కొన్న విధానాల ద్వారా సాంప్రదాయేత విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని ప్రోత్సహించడం జరుగుచున్నది.

17) రాష్ట్రములోని ఎత్తిపోతల పథకమునకు భారీపరిశ్రములకు అర్ధరాత్రి సమయములో ఎనర్జీ ఎక్సేంజి ద్వారా విద్యుత్ కావలసినంత కొనుగోలు చేయాలి, తెల్లవారుజామున ఏసీజన్‌లో చూసినా యూనిట్ ధర రూ॥ 1-19లకన్నా తక్కువ ధరకు దొరకడం దీని ప్రత్యేకత అని గ్రహించవలయును.

జ) మీ సలహాలను పరిశీలించగలము.

18) అభివృద్ధి చెందిన దేశాలు యూరప్, అమెరికా, చైనా, జర్మని వంటి దేశాల తరహాలో తక్కువ ధరకు దొరికితే విద్యుత్‌ను నిల్వచేసుకొనె సామర్థ్యము కలిగిన అతి పెద్ద బ్యాటరీలను సమకూర్చుకోవాలి.

జ) మీ సలహాలను పరిశీలించగలము.

19) ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ యొక్క పౌర సేవా పత్రములోని ప్రచురింపబడిన సేవాలోపమును చెల్లించు పరిహారమును పెంచాలి. సదరు పత్రమును అన్ని సబ్‌డివిజన్ పరిధి ఆఫీసు నందు వినియోగదారులకు తెలియపరిచే విధంగా బహిరంగ పరచాలి మరియు యల్. నెం. ఎపిఇఆర్‌సి / e- 202 / DD - Dist / 2016 తేది. 11.01.2016 ప్రొసీడింగ్స్ నెం. సెక్రటరి 10/2015, తేది 29.05.2015 ఆఫ్ ఎపిఇఆర్‌సిను కార్యాలయము ముందు నోటీసు బోర్డు నందు బహిరంగపరచాలి.

జ) ప్రస్తుతమున్న సిబ్బంది, సర్వీసుల దృష్ట్యా పౌరసేవా పత్రములోని పరిహారము పెంచాలనుట సమంజసం కాదు. పౌరసేవా పత్రమును సబ్‌డివిజన్ కార్యాలయములో ప్రదర్శించబడుచున్నది.

20) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నుండి ఎపియస్‌పిడిసిఎల్‌కు రావలసిన వ్యవసాయ సర్వీసులకు సంబంధించిన రాయితీ బకాయిలను సం॥ 2015-16 నుండి 2019-20వ ఆగస్టు నెలవరకు రావలసిన రూ॥ 5,857.08 కోట్ల రూపాయలును వెంటనే విడుదల చేసేటట్లు గౌరవ కమీషన్ వారు చర్యలు గైకొనాలి.

జ) 2018-19 నాటికి ప్రభుత్వము నుండి రావలసిన 5902 కోట్ల బకాయిలకు గాను ప్రభుత్వము విడుదల చేయుచున్న సబ్సిడీల వలన బకాయిలు నవంబరు 2019 నాటికి రూ॥ 4419 కోట్లకు తగ్గినవి.

DESPATCHED
DATE 3/1/20

JAO/RAC (OIC)

02/01/2020
చీఫ్ జనరల్ మెనేజర్ / ఆర్.ఎ.సి.,

దీని నకలు క్రిందివారికి పంపడమైనది :

1. ది సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC), 11-4-660, 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్
తిరుపతి

నుండి,
చీఫ్ జనరల్ మెనేజర్ / ఆర్.ఎ.సి.,
ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్,
ప్రధాన కార్యాలయము,
ఇంటి నెం. 19-13-65/A,
శ్రీనివాసపురం, తిరుపతి.

కు,
శ్రీ పి. రామమోహన్‌రెడ్డి
S/o పెంచల రెడ్డి
పెనుబల్లి పోస్టు
బుచ్చిరెడ్డిపాలెం మండలం
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

లేఖ.నెం.సిజియం / ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ /జియం/ ఆర్.ఎ.సి. / పి.నెం. 11 / డి.నెం.38 /20, తేది. 2 -01-2020

ఆర్యా,

విషయము : 2020-2021 సంవత్సరమునకు ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ యొక్క ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలు - శ్రీ పి. రామమోహన్, S/o పెంచల రెడ్డి, పెనుబల్లి పోస్టు, బుచ్చిరెడ్డిపాలెం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారి సూచనలు మరియు అభ్యంతరముల గురించి.

సూచిక : శ్రీ పి. రామమోహన్, S/o పెంచల రెడ్డి, పెనుబల్లి పోస్టు, బుచ్చిరెడ్డిపాలెం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

*****

పై సూచికలో, సెక్రటరి ఎ.పి.ఇ.ఆర్.సి వారి ఆదేశాలననుసరించి 2020-2021 సం॥ నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి వద్ద ప్రతిపాదించిన ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలకు శ్రీ పి. రామమోహన్, S/o పెంచల రెడ్డి, పెనుబల్లి పోస్టు, బుచ్చిరెడ్డిపాలెం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రు జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి పంపిన సూచనలు మరియు అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచడమైనది.

1) ఎల్.టి. 5- ఎ, క్యాటగిరిలోని బోరుబావి వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు అదాయపు పనున మదింపులు అను అంక్షలు లేకుండా 2020 - 21 ఆర్థిక సంవత్సరములో డిస్కమ్‌లు రోజుకు 9 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేయట గురించి.

ఎల్.టి. మరియు హెచ్.డి. క్యాటగరిలోని ఎత్తిపోతల పథకములు రైతులకు ఆదాయపు పన్ను మదింపుదారులు అను అంక్షలు లేకుండా ఉచిత విద్యుత్ సరఫరా చేయుచున్నారు. క్యాటగిరి ఎల్.టి. 5-బి లోని గ్రామీణ ఉద్యానవన నర్సరీల పెంపకముదారులయిన వ్యాపారస్తుల ఒత్తిడికి గత ప్రభుత్వము తలవగ్గి రోజు 9 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేయుచున్నది. గతములో it is in paying categrory and it is taxable income. అంక్షలు విద్యుత్ చట్టము 2003 లోని సెక్షన్ 45(4)కు వ్యతిరేకము. సెక్షన్ 45(6) ప్రకారము distribution licence shall not show undue prefernce to any person or class of persons or discrimentation against any person or class persons. It would lead to undue practices..

ఆదాయపన్ను మదింపుదారు అను అంక్షలు లేకుండా బోరు వ్యవసాయమునకు రోజుకు 9 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేసిన దానివలన రాష్ట్ర ప్రభుత్వము భరించవలసిన అదనపు ఆర్థిక భారము రూ. 2.2 కోట్లు as

per ARR proposal submitted by Discums for the Financial year 2020 - 21.

కావున దయవుంచి 2020-21 ఆర్థిక సంవత్సరములో ఎల్.టి. 5-ఎ లోని బోరుబావి రైతులకు ఆదాయపు పన్ను మదింపుదారులు అను అంక్షలు లేకుండా డిస్కమ్‌లో రోజుకు 9 గంటలు విద్యుత్ సరఫరా చేయవలసినదిగా కోరుచున్నాను.

జ) కార్పొరేట్ రైతు అనగా సెక్షన్ 2(7) ఆదాయ పన్ను చట్టం 1961 ప్రకారము ఆదాయపు పన్ను చెల్లింపుదారుడు కార్పొరోట్ రైతు వివిధ వనరుల నుండి సంపాదించిన ఆదాయానికి పన్ను చెల్లించుచు నేరుగా వ్యవసాయ కార్యకలాపాలలో పాల్గొంటారు. అందువలన అకేటగిరిలోని రైతులకు ప్రస్తుతమున్న ఎనర్జీ చార్జీలు యూనిట్‌కి రూ॥ 2.50 స్థానంలో ప్లాట్ రేట్ టారిఫ్ రూ॥ 200/- హెచ్‌పి / నెలకు ప్రతిపాదించడమైనది.

ఎత్తిపోతల పథకము సర్వీసును సామూహిక సన్నకారు రైతులు అందరికి కలిపి ఇవ్వడం జరుగుతుంది. కావున నాన్ కార్పొరేట్ వ్యవసాయ కేటగిరీ (ఎల్‌టి 5బి) సమానంగా కార్పొరేట్ వ్యవసాయ కేటగిరీకి ఉచిత విద్యుత్ అందించుట సమంజసం కాదు.

2) బోరుబావి వ్యవసాయ సర్వీసులకు ప్రస్తుతం ఉన్న కోటా పద్ధతిని రద్దు చేయుట గురించి మరియు వ్యవసాయ సర్వీసుకు కనీసము ముగ్గురు రైతులు కలిసి దరఖాస్తు చేయవలెను అను నిబంధనను తొలగించుట గురించి.

డిస్కమ్ 2003 విద్యుత్ చట్టములోని సెక్షన్ 43(1) ప్రకారము విద్యుత్ సర్వీసు కోసం దరఖాస్తు చేసిన వినియోగదారులకు నెలరోజులకు విద్యుత్ సర్వీసులను విడుదల చేసి విద్యుత్ సరఫరా చేయవలయును. వ్యవసాయ సర్వీసులకు ఇప్పుడు ఉన్న కోటా పద్ధతిని రద్దు చేయవలెను. దరఖాస్తు చేసిన అన్ని వ్యవసాయ సర్వీసులకు వెంటనే విద్యుత్ సరఫరా చేయవలయును. కోటా పద్ధతి విద్యుత్ చట్టము 2003లోని సెక్షన్ 43(1)కి వ్యతిరేకము. కోటా పద్ధతి వలన it would leads to undue prctices.

రైతులు వ్యవసాయ సర్వీసులు పొందాలంటే కనీసము ముగ్గురు రైతులు కలిసి దరశాస్తు చేయవలయును అను నిబందనను తొలగించవలెను. అది 2003 విద్యుత్ చట్టములోని సెక్షన్ 43(1)కు మరియు ఏ.పి.ఇ.ఆర్.సి. 4/2013 రెగ్యులేషన్‌కు వ్యతిరేకము. it would also leads to undue practices.

జ) 2003 విద్యుత్ చట్టములోని సెక్షన్ 43(1) ప్రకారము దరఖాస్తుదారులందరికీ సర్వీసులు ఇవ్వాలను నిబంధన ఉన్నా ఎపిఇఆర్‌సి రెగ్యులేషన్ 4-2013, సెక్షన్ 4(1) ప్రకారము ప్రభుత్వము నిర్ణయించిన లక్ష్యాలకు లోబడి వ్యవసాయ సర్వీసులు మంజూరు చేయవలెను. రైతులు వ్యవసాయ సర్వీసులు పొందుటకై ముగ్గురు కలసి దరఖాస్తు చేయపలెనను నిబంధన లేదు.

3) ఇ.పి.డి.సి.ఎల్. వారు 4/2013 రెగ్యులేషన్‌కు వ్యతిరేకము ఏ.పి.ఇ.పి.డి.సి.ఎల్. పరిధిలోని ఏలూరు ఎస్.ఇ. తాడేపల్లి గుడెఒం డి.ఇ., తాడేపల్లి గూడెం ఏ.డి.ఇ.చెబ్రోలు కెక్షన్ పరిధిలోని క్యాటగిరి -3లోని 45 మంది వినియోగదారుల దగ్గర డి.టి.ఆర్ ధర, ఏ.బి. స్విచ్ ధర మీటరు ధర అక్రమముగా వసూలు చేసినారు. వసూలు చేసిన సొమ్మును వారికి తిరిగి చెల్లించవలెను. అందులో 12 మంది వినియోగదారుల దగ్గర డి.టి.ఆర్. ధర డెవలప్‌మెంట్ చార్జీలు రెండు కూడా వసూలు చేసినారు. ఇది అక్రమము.

4/2013 రెగ్యులేషన్ ప్రకారము వినియోగదారుని దగ్గర డెవలప్‌మెంట్ చార్జీలు మాత్రమే వసూలు చేయవలయును.

డెడికేటెడ్ డి.టి.ఆర్ అయితే డి.టి.ఆర్ ధరను వసూలు చేయవలయును. అప్పుడు డెవలప్‌మెంట్ చార్జీలు వసూలు చేయరాదు. కావున ఇ.పి.డి.సి.ఎల్ వారు 4/2013 రెగ్యులేషన్‌కు వ్యతిరేకముగా వినియోగదారుల దగ్గర వసూలు చేసిన సొమ్మును తిరిగి వారికి వాపసు చేయవలెయును.

జ) ఇపిడిసిఎల్ పరిధిలోని అంశము.

4) ఎల్.వి.డి.ఎస్. పద్ధతి కన్నా హెచ్.వి.డి.ఎస్. పద్ధతి వలన అదనముగా తగ్గిన పంపిణీ నష్టముల శాతము ఎంత అనేది తెలుపవలెను. ప్రతిదానికి ఏ.పి.ఇ.ఆర్.సి. అనుమతి కోరే డిస్కమ్‌లు హెచ్.వి.డి.ఎస్ పథకమునకు ఏ.పి.ఇ.ఆర్.సి. అనుమతి ఉన్నదా లేదా తెలుపవలెను. అనుమతి లేకుంటే ఏ.పి.ఇ.ఆర్.సి. అనుమతి లేకుండా హెచ్.వి.డి.సి పథకము అమలు చేయవచ్చా లేదా తెలుపవలెను. హెచ్.వి.డి.ఎస్.కు పెట్టుచున్న పెట్టుబడి ఖర్చు ఎంత అనే వివరములు ఎస్.పి.డి.సి.ఎల్. మరియు ఇ.పి.డి.సి.ఎల్ తెలుపవలెను.

జ) హెచ్‌విడిఎస్ స్కీమును వ్యవసాయ సర్వీసులకు ఏర్పాటు చేయడం వల 2014-15 లో 10.33% ఉన్న పంపిణీ నష్టాలు 2019-20లో 8.18%కు తగ్గినవి. ఈ పనులకు సంబంధించిన నిధుల వివరములను గౌరవ ఎపిఇఆర్‌సి వారికి బహుళ వార్షిక పంపిణీ వ్యాపార టారిఫ్ ప్రతిపాదనల ద్వారా తెలియచేయడమైనది. ప్రస్తుతము రూ॥ 900 కోట్ల పనులు జరుగుచున్నవి.

5) ఉదయ పథకము ప్రకారము 2017/ సెప్టెంబర్, 30వ తేదీకి నూటికి నూరుశాతము వ్యవసాయ డి.టి.ఆర్‌లకు మీటర్లు బిగించవలెను. ప్రతి ఆరునెలలకు ఒకసారి డి.టి.ఆర్ మీటరు రీడింగు తీయవలెను. మీటరు రీడింగు ప్రకారము వ్యవసాయ విద్యుత్ రాయితీ సొమ్మును డిస్కమ్‌లకు ప్రభుత్వము చెల్లించవలెను. దీనివలన ప్రభుత్వము వ్యవసాయ సబ్సీడి ఎంత చెల్లించవలెయును అని ఖచ్చితముగా తెలియును. హెచ్.వి.డి.ఎస్. అమలులో ఉన్నది కనుక ఇతి సులభము. ఈ పద్ధతిని ఖచ్చితముగా అమలు చేయవలయును అనికోరుచున్నాను.

జ) ఉదయ్ పథకములో వ్యవసాయ డిటిఆర్‌లకు మీటర్లు బిగించుట అనునది కనపరచబడలేదు.

6) రోజుకు 9గంటలు విద్యుత్ సరఫరా జరుగు ఐ.డి.సి.ఎల్.టి మరియు హెచ్.టి ఎత్తిపోతల పథకములకు కూడా ఖచ్చితముగా మీటర్లు బిగించవలెను.

జ) 16గంటలు వాడు ఎత్తిపోతల పథకములకు మీటర్లు బిగించబడినవి. రోజుకు 9గం॥లు విద్యుత్ సరఫరా జరుగు ఐ.డి.సి. పథకములకు మీటర్లు బిగించుట పరిశీలింపబడును.

7) ఏ.పి.ఇ.ఆర్.సి వారు 1/2015 రెగ్యులేషన్‌ను తేది. 01.04.2017 నుండి Curtailed చేసినారు (అమలులో లేకుండా నిలుపుదల చేయుట జరిగినది). దానికి కారణము తెలిజేయవలసినదిగా కోరుచున్నాము.

జ) రెగ్యులేషన్ 1/2015 ద్వారా నిర్ణయించబడ్డ పవన విద్యుత్ చార్జీలు మిగత రాష్ట్రాలతో బిడ్డింగ్ ద్వారా కనుగొనబడిన చార్జీల కన్నా కొంచం ఎక్కువగ వుండటం వలన వినియోగదారుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని విద్యుత్ కొనుగోలు వ్యవయం తగ్గించే నిమిత్తం పంపిణీ సంస్థలు 1/2015 రేగ్యులేషన్ యొక్క కాలపరిమితిని మద్యలోనే అంటే 2017 నాటికే ముగించవలెనని విద్యుత్ నియంత్రణ మండలకి ఓ.పి. నెం.5/2017 ద్వారా నివేదించినవి. గౌరవనీయ కమీషన్ వారు 2018లో ఓ.పి. నెం. 5/2017కి ఇచ్చిన ఉత్తర్వు ద్వారా పవన విద్యుత్ టారీఫ్ రెగ్యులేషన్‌ను 2017 వరకే పరిమితం చేసినారు.

8) విద్యుత్ సరాసరి కొనుగోలు ధర తగ్గించుట గురించి.

16-17 ఆర్థిక సంవత్సరములోవిద్యుత్ సరాసరి కొనుగోరు ధర యూనిట్‌కి 3.72 రూ॥ అది 2020-21 ఆర్థిక సంవత్సరము నాటికి యూనిట్‌కి 4.91 రూ॥గా పెరిగిన, 2016-17 ఆర్థిక సంవత్సరము నుండి 2020-21 నాటికి యూనిట్ 1కి సరాసరి విద్యుత్ కొనుగోరు ధర 1.90 రూ॥ లు పెరిగినది. దీనికి కారణము తెలుపవలెను. విద్యుత్ కొనుగోలు ధర పెరుగుదల వినియోగదారులకు మోయలేని భారము. అది విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు లాభము. వినియోగదారులు హితము ఉండవలయును. విద్యుత్ కొనుగోలు ఖర్చు తగ్గించవలయును అని కోరుచున్నాము.

జ) ఆర్థిక సంవత్సరం 2020-21నకు సరాసరి విద్యుత్ కొనుగోలు వ్యయం రూ॥ 4.84/-యూగా ప్రతిపాదించబడినది. ఆ॥సం॥ 2016-17తో బేరీజు వేస్తే సరాసరి విద్యుత్ కొనుగోలు వ్యయం యూనిట్‌కు రు. 1.12 పెరిగింది. దీనికి ప్రధాన కారణం ధర్మల్ విద్యుత్ కేంద్రాలలో వాడే బొగ్గు చార్జీలు మరియు రైల్వే రవాణా చార్జీలు పెరగటం. కొత్తగా వస్తున్న ధర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణ ఖర్చు పెరగటం వలన స్థిర వ్యయం కూడా పెరిగింది. వచ్చే ఆర్థిక సంవత్సరములో కృష్ణపట్నం రెండవ దశ (800 మె.వా) మరియు విటిఎప్ ఐదవ దశ (800 మె.వా) థర్మల్ విద్యుత్ కేంద్రాలు కూడా పనిచేయటం ప్రారంభిస్తాయి. వాటి స్థిర చార్జీలు కూడా ఆ॥సం॥ 2020-21 సరాసరి విద్యుత్ చార్జీలలో కలుపబడినాయి.

9) వ్యవసాయ COS (Cost of Service) ను తగ్గించుటను గురించి,

వ్యవసాయమనకు COS (Cost of Service) 2016-17లో యూనిట్ 1కి 4.28 రూ॥ ఉన్నది. అది 2020-21 ఆర్థిక సంవత్సరము నాటికి 7.15రూ॥ పెరిగినది. ఒక యూనిట్ విద్యుత్‌పై 2.87 రూ॥ పెరిగినది. వ్యవసాయ COS పెరుగుదలను తగ్గించవలెను. వ్యవసాయ COSపెరిగిన కారణముగా రోజుకు 16 గంటలు విద్యుత్ సరఫరా అగి ఎత్తిపోతల పథకములు రైతులు ఉచిత విద్యుత్ హెచ్.పి. 1కి సంవత్సరమునకు 1500 యూనిట్స్ పోను తరుపాత వాడిన యూనిట్లకు యూనిట్ 1కి 7.15 రూ॥ చెల్లించవలయును. ఇది వారికి మోయలేని భారము. కావున వ్యవసాయ COS ను తగ్గించవలెను అని కోరుచున్నాను.

జ) ఆ॥సం॥ 2016-17నకు విద్యుత్ కొనుగోలు ఖర్చు రూ॥ 3.72 / యూనిట్ మరియు హెచ్.టి. ఎత్తిపోతల పథంలో ఎనర్జీ చార్జీలు రూ॥ 5.60 / యూనిట్‌గా వున్నవి. ప్రస్తుత ప్రతిపాదిత టారిఫ్‌లో హెచ్‌టి ఎత్తిపోతల పథకంలో ఎనర్జీ చార్జీలు 7.15 / యూనిట్ గా ప్రతిపాదించడమైనది. ఇది ఆ॥సం॥ 2016-17 కన్నా 27.6% ఎక్కువగా వున్నది మరియు సంబంధిత విద్యుత్ కొనుగోలు ఖర్చు రూ॥ 4.84 యూనిట్‌గా ప్రతిపాదించడమైనది. ఇది ఆ॥ సం॥ 2016-17 కన్నా 30% ఎక్కువగా వున్నది. ఆ॥సం॥ 2016-17నకు సంబందించిన ఎల్.టి. వ్యవసాయ కాస్ట్ ఆఫ్ సర్వీసును హెచ్‌టి ఎత్తిపోతల పథకం ఎనర్జీ చార్జీలతో, అభ్యంతరదారుడు పొరపాటున పోల్చడం జరిగినది. విద్యుత్ కొనుగోలు ఖర్చులో పెరుగుదల వలన హెచ్‌టి ఎత్తిపోతల పథకంలో టారిఫ్ రూ॥ 7.15 పెంచడం తప్పనిసరియైనది. ఇది సమంజసం కూడా.

10) విద్యుత్ ఘాతము సంభవించి చనిపోయిన వారి ఎక్స్‌గ్రేషియా చెల్లించుట గురించి.

2/2017 రెగ్యులేషన్ సెక్షన్ 18 ప్రకారము (విద్యుత్ ఘాతము) ప్రమాత సంఘటనపై నివేదిక డిస్కమ్ యొక్క ఏ.ఇ. 24 గంటల లోపల డివిజనల్ ఇంజనీరు చేరునట్లు పంపలేను. విద్యుత్ ఘాతము యొక్క నివేదిక విద్యుత్ ఘాతము డిస్కమ్ తప్పిదము వలనా? లేదా మరేకారణముల వలన అయినను నివేదిక పంపవలయును . ఏ.పి.ఎస్.పి.డి.ఎల్. నెల్లూరు సర్కిల్, కావలి డివిజన్‌లోని బోగోలు సెక్షన్‌లో పరిధిలోని జడగోగుల గ్రామములో తేది. 20.06.2017న విద్యుత్ ఘాతము సంభవించి ఇద్దరు మనుషులు మణించినారు. ఈ రోజు వరకు బోగోలు

ఏ.ఇ., డి.ఇ. గారికి నివేదిక ఇవ్వలేదు.

2-2017 రెగ్యులేషన్‌లో నష్టపరిహారము అనుపదమునకు బదులు ఎక్స్‌గ్రేషియా అనుపదమును చేర్చవలయును.

విద్యుత్ ఘాతము జరిగి మనుషులు మరణించినప్పుడు గాని, గాయములు తగిలినగాని, తప్పు ఒప్పులతో సంబంధములు లోకుండా దయా గుణములో డిస్కమ్‌లు విద్యుత్ ఘాతము సంభవించిన మరణించిన వ్యక్తికి ఎక్స్‌గ్రేషియా చెల్లించవలెను. విద్యుత్ ఘాతములు నివారించవలెను అంటే ఎలక్ట్రికల్ సేఫ్టీ పద్ధతులు సరిగా ఉండవలెను.

ఉదాహరణకు హెచ్.వి.డి.ఎస్., డి.టి.ఆర్‌లకు ఎర్తింగ్ సరిగా లేదు అది ఖర్చుతో కూడినది హెచ్.వి.డి.ఎస్, డి.టి.ఆర్‌లకు ఎర్తింగ్ సబ్‌స్టేషన్ నుండి డి.టి.ఆర్ వరకు న్యూట్రల్ తీగను వేయవలెను. గతములో ఈ విదానము అమలులో వున్నది. అది ఖర్చుతో కూడినది అని ఆ విధానమును మానవేసినారు. అది సి.ఇ.ఏ. రెగుయ్లంషన్ 2010కి వ్యతిరేకము. Prevention is better than coure it is past. Present prevention is costlier, Cure is cheap. క్యూర్ అనగా విద్యుత్ ఘాతమునకు మనిషి చనిపోతే ఎక్స్‌గ్రేషియా చెల్లించడము. కాని డిస్కమ్‌లు అవి కూడా చెల్లించవు.

డెడికేటెడ్ పవర్‌లైన్ (ప్రత్యేక లేను) వేసుకొన్న బోరు బావి రైతులకు రోజుకు 16 గంటలు విద్యుత్ సరఫరా చేయుట గురించి.

జ) నెల్లూరు సర్కిల్ కావలి డివిజన్‌లోని బోగోలు సెక్షన్ పరిదిలో జరిగిన విద్యత్ ఘాతం యొక్క నివేదికను డి.ఇ. గారికి పంపడం జరిగినది. విద్యుత్ ఘాతము జరిగి మనుష్యులు మరణించినపుడు గాని, గాయములు తగిలినపుడు గాని గౌరవ కమీషన్ వారు జారీ చేసిన రెగ్యులేషన్ సంఖ్య 2-2017 ప్రకారము నష్ట పరిహారం చెల్లించడం జరుతుంది. డిస్కంలు అన్ని భద్రతా చర్యలను గైకొనుచున్నవి. అన్ని ఫీడర్లలో మొదటి 5 కి.మీ. వరకు న్యూట్రల్ వైరు వేయడం జరిగినది.

11) రోజుకు 24 గంటలు విద్యుత్ సరఫరా జరుగు నగరములో బోరుని రైతులకు సంవత్సరమునకు హెచ్.పి. 1కి 1500 యూనిట్స్ ఉచితము తరువాత వాడిని విద్యుత్‌కు యూనిట్ 1కి సి.ఓ.ఎస్. ప్రకారము విద్యుత్ చార్జీలు వసులు చేయుచున్నారు.

ఆ విధముగా డెడికేటెడ్ పవర్‌లైన్ వేసుకొని రోజుకు 16 గంటలు విద్యుత్ సరఫరా చేసి సంవత్సరమునకు హెచ్.పి. 1కి 1500 యూనిట్స్ ఉచితము తరువాత వాటిన విద్యుత్‌ను యూనిట్ 1కి సి.ఓ.ఎస్. ప్రకారము వసూలు చేయవలసినదిగా కోరుచున్నాను.

జ) ఈ అంశం గౌరవ కమీషన్ పరిధి లోనిది.

12) కాల్ సెంటర్‌లను తిరిగి ప్రారంభించుట గురించి.

కాల్ సెంటర్‌లు ప్రారంభించిన దానివలన ఇటు వినియోగదారులకు, అటు డిస్కమ్‌లకు అనేక లాభములు ఉన్నవి. గత ఆర్థిక సంవత్సరము అనగా 2019-20 లో కేటగిరీలు మార్పు చేయబడినవి. వాటిని ఈ-సేవ ద్వారా అప్‌డేట్ చేసేందుకు 6 నెలలు సమయం పట్టినది. ఈ లోపల వినియోగదారులు అనేక సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చినది. అందువల ఖచ్చితముగా కాల్ సెంటర్స్‌లను తిరిగి ప్రారంబించవలెనని కోరుచున్నాము.

జ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అన్ని సర్వీసులను మీసేవా కేంద్రాలకు తేది. 26.09.19 నుండి బదిలీ చేయడం జరిగినది.

13) ఎల్.వి.ఎస్. విద్యుత్ సంస్థతో డిస్కమ్‌లు ఏ సంవత్సరములో పి.పి.ఏ. చేసుకొనినారు, ఎన్ని సంవత్సరములకు పి.పి.ఏ. చేసుకొనినారు. పి.పి.ఎ. పూర్తయ్యే రోజుకు స్థిరచార్జీల క్రింద ఎల్.వి.ఎస్.కు ఎంత చెల్లించినారే తెలుపవలెను?

జ) ఎల్.వి.ఎస్. పవర్ ఎపిఇపిడిసిఎల్ పరిధిలోనిది. ఎపిఎస్‌పిడిసిఎల్ ఆసంస్థతో ఎలాంటి పిపిఎ కుదుర్చుకొనలేదు.

14) సింహపురి విద్యుత్ సంస్థతో డిస్కమ్‌లకు పి.పి.ఎ. ఉన్నదా వుంటే విద్యుత్‌ను ఆ సంస్థ దగ్గర కొనుగోలు చేయుచున్నారా లేదా? తెలిపవలెను.

పి.పి.ఏ. వుండి సింహపురి సంస్థ డిస్కమ్‌లకు విద్యుత్ సరఫరా చేయుచున్నదా లేదా? తెలుపవలెను. విద్యుత్ సరఫరా చేయకపోతే అపరాధ రుసుము విధించుచున్నారా లేదా? తెలుపవలెను. అపరాధరుసుము విధించకపోతే ఎందుపలన విధించుట లేదో తెలుపవలెను.

జ) ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థలు (అనగా ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ & ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యత్ పంపిణి సంస్థ) మరియు M/s సింహపురి ఎనర్జీ లిమిటెడ్ మధ్య తేది. 23.11.2016న ముసాయిదా విద్యుత్ కొనుగోలు ఒప్పందం (PSA) జరిగింది. M/s సింహపురి ఎనర్జీ లిమిటెడ్ యొక్క ముసాయిదా విద్యుత్ కొనుగోలు ఒప్పందం (PSA) సవరణలపై గౌరవ కమీషన్ నుండి ఆమోదం రాలేదు. కాబట్టి శాశ్వత ప్రాతిపదికన విద్యుత్ కొనుగోలు ఒప్పందం M/s సింహపురి ఎనర్జీ లిమిటెడ్‌కు మరియు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థలకు మధ్య జరగలేదు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థలకు (అనగా ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ & ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ) మరియు M/s సింహపురి ఎనర్జీ లిమిటెడ్‌కు మధ్య విద్యుత్ కొనుగోలు ఒప్పందం (PPA) లేనందున విద్యుత్ సరఫరా చేయకపోవటానికి జరిమానా విధించాల్సిన అవసరం తలెత్తలేదు.

15) హిందుజా విద్యుత్ సంస్థతో ఏ సంవత్సరంలో డిస్కమ్‌లు పి.పి.ఏ. చేసుకొనినారో తెలుపవలెను. ప్రస్తుతము హిందుజా విద్యుత్ సంస్థ నుండి ఏ ప్రాదిపదికన విద్యుత్ కొనుగోలు చేయుచున్నారో తెలుపవలెను.

జ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క విభజన తరువాత, విద్యుత్ కొనుగోలు ఒప్పందం (PPA) తేది. 15 ఏప్రిల్ 1998కి కొనసాగింపు ఒప్పందం తేది. ఏప్రిల్ 28,2016 న ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థలు మరియు M/s హిందూజకు మధ్య జరిగింది. గౌరవనీయమైన ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి యొక్క ఆదేశాల మేరకు మరియు M/s హిందూజ దాఖలు చేసిన అప్పీల్‌పై అప్పీలేట్ ట్రిబ్యునల్ (ఆ.ప్.ట.ల్) ఆమోదించిన మధ్యంతర ఉత్తర్వుల ఆధారంగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థలు M/s హిందూజ నుండి విద్యుత్ సరఫరాను పొందుతున్నాయి.

16) డిస్కమ్‌లు విద్యుత్ చట్టము 2003 మరియు ఏ.పి.ఇ.ఆర్.సి. రెగ్యులేషన్‌లను డిస్కమ్‌లు అమలు చేయుట గురించి.

డిస్కమ్ వినియోగదారులకు అనుకూలముగా ఉన్న విద్యుత్ చట్టము 2003లోని కొన్ని సెక్షన్‌లను, అలాగే వినియోగదారులకు అనుకూలముగా ఉన్న ఏ.పి.ఇ.ఆర్.సి. రెగ్యులేషన్‌లను అమలుచేయుట లేదు. అమలు చేస్తే డిస్కమ్‌లకు నష్టపోవును అని కుంటిసాగు తెలిపెదరు.

ఉదాహరణకు 2003 విద్యుత్ చట్టము సెక్షన్ 45(4) సెక్షన్ 43(1) ఎస్.ఓ.పి.లను డిస్కమ్‌లు సరిగా అమలు చేయుటలేదు. రెగ్యులేషన్ 4-2013ని ఇ.పి.డి.సి.ఎల్. తేది. 19.09.2018 వరకు అమలు చేయలేదు.

విద్యుత్ చట్టము 2003లోని సెక్షన్ 45(4) సెక్షన్ 43(1) ఈ రోజుకు కూడ సరిగా అమలు కావటము లేదు.

ఉదాహణకు కేటగిరి 5ఎలోని ఆదాయపన్ను ముదింపుదారులకు విద్యుత్ చార్జీలు విధించుట, సెక్షన్ 45(4) వ్యతిరేకము. అలాగే సెక్షన్ 43(1) ప్రకారము వినియోగదారులు విద్యుత్ సర్వీసుల కొరకు దరఖాస్తు చేసిన నెల రోజుల లోపల విద్యుత్ సర్వీసులను విడుదలచేయవలయును. ఇప్పటికీ ముఖ్యముగా కేటగిరి -5లో ఇది అమలు కావటంలేదు. ఎస్.ఓ.పి.ని సరిగా అమలు చేయుటలేదు. ఉదాహరణకు డి.టి.ఆర్.లు కాలిపోయిన సమయములో రైతులే సొంతముగా వారి వాహనములు పెట్టి డి.టి.ఆర్.ను మార్చుకొనెదరు.

2003 విద్యుత్ చట్టము ఏ.పి.ఆర్.సి. రెగ్యులేషన్ అమలులో డిస్కమ్‌లకు వినియోదదారుల హితముండదు. వినియోగదారులకు చట్టము చుట్టము కాదు. డిస్కమ్‌లకు నష్టము వచ్చిననూ విద్యుత్ ఉత్పత్తిదారులకు పి.పి.ఏ.లనుఖచ్చితముగా అమలుచేయుదురు. చట్టము వారికి చుట్టము. ఇక్కడ విద్యుత్ ఉత్పత్తిదారుని హితముండును.

ఉదాహరణకు ఎల్.వి.ఎస్.విద్యుత్ సంస్థకు పి.పి.ఏ. ప్రకారము ఒక యూనిట్ విద్యుత్‌ను కూడా కొనుగోలు చేయకుండా స్థిర చార్జీల క్రింద 2013 వరకు 420 కోట్లు చెల్లించినారు. చట్టము కొందరికి చుట్టము మరి కొందరికి శత్రువు కాకూడదు. వినియోదారుల పట్ట డిస్కమ్‌లు విపక్ష చూపరాదు. కావున దయవుంచి విద్యుత్ చట్టము 2003ను ఏ.పి.ఆర్.సి. రెగ్యులేషన్‌లను ఖచ్చితముగా డిస్కమ్‌లు అమలు చేయునట్లు చూడవలసినదిగా కోరుచున్నాము.

జ) ఎస్.ఓ.పి.లు సాధారణముగా అమలు చేయబడుచున్నవి. ఏదైనా నిర్ధిష్ట ఫిర్యాదు ఉన్నచో పరిష్కారమునకు చర్యలు తీసుకోబడును.

కార్పొరేట్ రైతు అనగా సెక్షన్ 2(7) ఆదాయపన్ను చట్టం 1961 ప్రకారము ఆదాయపు పన్ను చెల్లింపుదారుడు కార్పొరేట్ రైతు వివిధ వనరుల నుండి సంపాదించిన ఆదాయానికి పన్ను చెల్లించుచు నేరుగా వ్యవసాయ కార్యకలాపాలలో పాల్గొనెదరు. అందువల ఉచిత విద్యుత్ అందించడం సమంజసంకాదు.

2003 విద్యుత్ చట్టములోని సెక్షన్ 43(1) ప్రకారము దరఖాస్తుదారులందరికీ సర్వీసులు ఇవ్వాలను నిబంధన ఉన్నా ఎపిఇఆర్‌సి రెగ్యులేషన్ 4-2013, సెక్షన్ 4(1) ప్రకారము ప్రభుత్వము నిర్ణయించిన లక్ష్యాలకు లోబడి వ్యవసాయ సర్వీసులు మంజూరు చేయవలెను. రైతులు వ్యవసాయ సర్వీసులు పొందుటకై ముగ్గురు కలసి దరఖాస్తు చేయవలెనను నిబంధన లేదు.

ఎల్.వి.యస్ పవర్ ఎపిఇపిడిసిఎల్ పరిధిలో ఉన్నది. ఎపియస్‌పిడిసిఎల్ ఆసంస్థతో పిపిఎ కుదుర్చుకొనలేదు.

17) డిస్కమ్‌లు జె.ఎల్.ఎమ్. స్థాయి వరకు టారిఫ్ ఆర్డరు పట్ల అవగాహన కల్పించుట గురించి. డిస్కమ్‌లలో కొందరు ఏ.ఇ.లకు, లైన్‌మెన్‌లకు ,జె.ఎల్.ఎమ్.లకు టారిఫ్ పట్ల అవగాహన సరిగాలేదు. ఉదాహరణకు

ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్. నెల్లూరు విద్యుత్ సర్కిల్, కావలి డివిజన్, బుచ్చిరెడ్డిపాళెం సబ్ డివిజన్‌లోని దామరమడుగు సెక్షన్‌లో గల పెనబల్లి గ్రామములో గల ఎస్.నెం. 1481 యజమాని పోలిరెడ్డి రామ్మోహన్ అనే రైతు అతని పొలములో బెల్లం తయారు చేయుట కొరకు చెఱుకు గానుగ అడుటకు చెఱకు క్రషర్‌ను అమర్చినాడు. దానికి విద్యుత్ సర్వీసు సరఫరా చేయమని 2018-19 ఆర్థిక సంవత్సరములో దరఖాస్తు చేయగా అతనికి క్యాటగిరి-2లో సర్వీసును విడుదల చేసి విద్యుత్ సరఫరా చేసినారు. 2018-19 ఆర్థిక సంవత్సరములో చెఱకు క్రషన్ కేటగిరి-3 లోఉన్నది. అప్పుడు విద్యుత్ చార్జీ యూనిట్ 1కి 3.86 ఉండినది. దానికి బదులుగా అతను యూనిట్ 1కి 5.40 చెల్లించి నష్టపోయినాడు. 2019-20లో కేటగిరి -3ను కేటగిరి -5లో చేర్చి ఉచిత విద్యుత్‌ను అందించినారు. ఆ సౌకర్యమును ఆయన పొందలేకపోయి, నష్టపోయినాడు.

కావున డిస్కమ్‌లు ముద్రించు చిన్న టారిఫ్ పుస్తకములు ఎక్కువ సంఖ్యలో ముద్రించి జె.ఎల్.ఎమ్. స్థాయి వరకు వాటిని సరఫరా చేసి వారికి టారిఫ్ ఆర్డర్ పట్ల అవగాహన కల్పించవలెను. అలాగే వినియోగదారులకు కూడ ఆ పుస్తకములను సరసమైన వెలకు విక్రయించి వారికి కూడా టారిఫ్ ఆర్డర్ పట్ల అవగాహన కల్పించవలెను అని కోరుచున్నాము.

జ) చిన్న టారిఫ్ పుస్తకాలను ఎ.ఇ. స్థాయి ఉద్యోగులకు పంపిణీ చేయుచున్నాము. టారిఫ్ ఆర్డర్ పట్ల ఎఇఇ / ఎఇ మరియు జెఎఒ / ఇఆర్ఓ స్థాయి వరకు అవగాహన కొరకు శిక్షణ ఇవ్వడం జరిగినది మరియు క్షేత్ర స్థాయి ఉద్యోగులకు కూడా అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకోగలము.

18) ఇ.ఆర్.ఓ. ఆఫీసు వారు వినియోగదారులకు వారి విద్యుత్ సర్వీసులకు అకౌంట్ కాపీ కోరిన వెంటనే ఇచ్చుట గురించి.

2019-20 ఆర్థిక సంవత్సరములో బుచ్చిరెడ్డిపాళెం ఇ.ఆర్.ఓ. పరిధిలో చాలామంది చేపల రైతులకు లోడు ఎక్కువగా ఉన్నది. అని ఏ.సి.డి. చార్జీలు విధించినారు. దాని వివరములు కోరుచూ జె.ఏ.ఓ.ను కలిసి వారికి సర్వీసు అకౌంట్ కాపీ అడుగగా ఇచ్చుటకు నిరాకరిం చినారు. తిరిగి వారు ఎస్.ఏ.ఓ.కు మొరపెట్టుకొని అకౌంట్ కాపీ తెచ్చికోవలసిన పరిస్థితి వచ్చినది. చార్జీల వివరములు విద్యుత్ బిల్లులో సరిగా ముద్రించబడవు వాటిని అర్థము చేసుకొనుట చాలా కష్టము. వినియోదారుని యొక్క సర్వీసు అకౌంట్ కాపీ ఇవ్వటము ఇ.ఆర్.ఓ. గారి విధి. కావున డిస్కమ్ వారి వినియోగదారులు కోరగా వారి సర్వీసు అకౌంట్ కాపీ ఇవ్వవలెను. అది జరుగునట్లు చర్యలు తీసుకోవలయును.

జ) వినియోగదారుని అభ్యర్థన ప్రకారం అకౌంట్ కాపీని వినియోగదారునికి ఇవ్వవలసినదిగా సంబంధిత అసిస్టెట్ అకౌంట్స్ ఆఫీసర్ / జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌లకు తగిన ఉత్తర్వులను ఇవ్వడం జరుగుతుంది.

19) గౌరవ కమీషన్ జరుపు బహిరంగ విచారణలో నా అభ్యంతరములు / సలహాలు నేరుగా భారతీయ కిసాన్ సంఘము తరపున హాజరై వ్యక్తిగతముగా విన్నవించదలచుకొన్నాను. కావున నాకు అవకాశము కల్పించవలసినదిగా కోరుచున్నాను.

జ) క్రింద తెలిపిన విజయవాడ, కడప, తిరుపతి బహిరంగ విచారణ సమయములలో పాల్గొని తమ సూచనలను / అభ్యంతరములను తెలియజేయవచ్చును.

స్థలము/తేది	బహిరంగవిచారణ జరుగు ప్రదేశము	సమయము
విజయవాడ (09-01-2020) గురువారము	సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయం / ఆపరేషన్ అఫీసు, విజయవాడ, ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్, పి.డబ్ల్యూ.డి గ్రౌండ్ ఎదురుగా, విజయవాడ	ఉ॥ 10-00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు మరియు మ॥ 2.00 గం॥ నుండి సా॥ 4.30గం॥ల వరకు.
కడప (10-01-2020) శుక్రవారము	జెడ్.పి. మీటింగ్ హాల్, కడప	ఉ॥ 10-00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు మరియు మ॥ 2.00 గం॥ నుండి సా॥ 4.30గం॥ల వరకు.
తిరుపతి (11-01-2020) శనివారము	కాన్ఫెరెన్స్‌హాలు, కార్పొరేట్ ఆఫీసు (విద్యుత్‌నిలయం), / ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్, ఇ.నెం. 19-13-65/ఎ, శ్రీనివాస కళ్యాణమండపము వెనుక వైపు, తిరుచానూరు రోడ్డు, తిరుపతి-517 503	ఉ॥ 10-00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు మరియు మ॥ 2.00 గం॥ నుండి సా॥ 4.30గం॥ల వరకు.

01/c

DESPATCHED
DATE 04/01

02/01/2020

చీఫ్ జనరల్ మెనేజర్ / ఆర్.ఎ.సి.,

దీని నకలు క్రిందివారికి పంపడమైనది :

1. ది సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC), 11-4-660, 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు